క్లుప్తంగా

వామ్మో ఇదేం రోడ్డు?


గుంతలమయంగా రోడ్డు

జిన్నారం (పటాన్‌చెరు): సంగారెడ్డి–మేడ్చల్ జిల్లాల సరిహద్దులోని ఓ రోడ్డు అధ్వాన్నంగా మారింది. జిల్లా సరిహద్దులోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీకి, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేటకు అతి సమీపంలో ఉన్న ప్ర ధాన రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలుమార్లు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరినా ఈ రోడ్డు తమ పరిధిలోకి రాదని దాటవేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. భారీగా గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వెంటనే అధికారులు స్పందించి తక్షణమే రోడ్డును బాగుచేయించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా భక్తులు ఆయా దేవాలయాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని మక్త్యాసారం ఆత్మానందాశ్రమంలో పరమహంస పరివ్రజకాచార్య మదనానంద సరస్వతి స్వామి, భగవద్భక్త పరాగ పూజ్య పాదరాజయోగి వెంకటస్వామి గురుమూర్తులకు భక్తులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా అంతారం జీవన్ముక్త సంస్థానంలో పాండురంగ విఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తులతో పాటు జీవన్ముక్త మహారాజ్‌కు, బుదేరా భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవాలయంలో దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు నివాళి


కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న నాయకులు

పటాన్‌చెరు టౌన్: ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద మృతులకు ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం రాత్రి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, ఎస్ఆర్కే యువసేన సభ్యులతో కలిసి ఇస్నాపూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి విజేందర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజగోపాల్ యాదవ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి సంగమేష్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన లింగాయత్‌లు



జహీరాబాద్ టౌన్: లింగాయత్ సమన్వయ సమితి పిలుపు మేరకు ఆదివారం నిర్వహించిన లింగాయత్ మహార్యాలీలో పాల్గొనేందుకు జహీరాబాద్ ప్రాంతం నుంచి వీరశైవ లింగాయత్‌లు హైదారాబాద్ తరలివెళ్లారు. మహార్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్రీయ బసవదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పాటిల్ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుంచి నాయకులు జహీరాబాద్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లింగాయత్ సమన్వయ సమితి సభ్యులు ఆదివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. లింగాయత్ హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన లింగాయత్ మహార్యాలీ, బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివెళ్లారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మునిపల్లి మండలంలోని మేళ సంఘం గ్రామంలో దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ కోరారు. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

7న మంత్రి హరీశ్‌రావు రాక

మునిపల్లి(అందోల్): ఈ నెల 7వ తేదీన చిన్న చల్మెడ గ్రామ శివారులో సంఘమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు మంత్రి హరీశ్‌రావు హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రక్తదానం.. ప్రాణదానం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- ఘనంగా సురక్షా దినోత్సవం


పటాన్‌చెరు టౌన్: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, పక్కన డీఎస్పీ భీమ్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: రక్తదానం.. ప్రాణదానమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పోలీసుశాఖలో తెచ్చిన సంస్కరణలు విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలు పోలీసులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు వీలు ఏర్పడిందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి, పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసులురెడ్డి, బొల్లారం సీఐ సురేందర్‌రెడ్డి, జిన్నారం సీఐ వేణుకుమార్, బీడీఎల్ సీఐ వినాయకరెడ్డి, పటాన్‌చెరు క్రైమ్ సీఐ లాలూనాయక్, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి, ఇస్నాపూర్ సర్పంచ్ బాలమణి శ్రీశైలం, ఎంపీటీసీ అంజిరెడ్డి, పోలీసు సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు మెరాజ్‌ఖాన్, సందీప్, సునీల్‌రెడ్డి, రామకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

యువత ముందుకు రావాలి

ఎమ్మెల్యే మాణిక్‌రావు


రక్తదానం చేస్తున్న హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్

జహీరాబాద్ టౌన్: రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జహీరాబాద్ పోలీసులు, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో పట్టణంలోని వాసవి కళ్యాణ మంటపంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసులు సురక్ష దినోత్సవం నిర్వహిస్తూ రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులకు, యువకులకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పోలీసులతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రఘు, జహీరాబాద్ టౌన్ సీఐ భూపతి, ఎస్ఐ శ్రీకాంత్, జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశం, ఎస్ఐలు వినయ్‌కుమార్, కాశీనాథ్, పరమేశ్వర్, రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహినోద్దీన్, నాయకులు మంకాల్ సుభాష్, గుండప్ప, విజయ్‌కుమార్, వైజ్యనాథ్, రాములు నేత, సురేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన


భజన చేస్తున్న భక్తులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో ఆదివారం నగర సంకీర్తనను భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు కీర్తనలు, భ భజనలు చేస్తూ భగవంతుడిని స్మరించారు. పట్టణ ప్రముఖులు, డాక్టర్లు, వ్యాపారులు, ఇతర వర్గాల ప్రజలతో పాటు స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అల్పాహారం అందజేశారు.

వీరశైవ లింగాయత్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం

జహీరాబాద్ టౌన్: నియోజకవర్గం వీరశైవ లింగాయత్ ఉద్యోగుల సంఘం సమావేశం ఆదివారం అతిథిఇన్ హోటల్‌లో నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌర అధ్యక్షుడిగా బస్వరాజ్, అధ్యక్షులుగా నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్ శెట్టి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, సంతోష్‌కుమార్, వైద్యనాథ్, శ్రీపాల్, శాంతకుమార్, నాగన్న, కోశాధికారులుగా సంగమేశ్వర్, చంద్రశేఖర్, కార్యదర్శులుగా సంతోష్ కుమార్, నీలకంఠం స్వామి, దేవరాజ్, ప్రసాద్ బాబు, మల్లయ్యస్వామి, రమేష్, రమేష్ కంకోల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దత్తాత్రి, శంకర్, సతీష్, జయప్రకాష్, చంద్రశేఖర్, సలహాదారులుగా డాక్టర్ సిద్దన్న, బసప్ప, సంగమేశ్వర్, బసలింగయ్య, న్యాయసహాలదారులుగా సోమశేఖర్, సంగప్ప, రుద్రయ్యస్వామి, విశ్వనాథ్, సభ్యులుగా రాజేశ్వర్, హన్మంత్, ప్రవీణ్, విజయ్‌కుమార్, జితేందర్, శివకుమార్, శరణప్ప, సురేందర్‌పాటిల్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి


వట్‌పల్లి: ఎద్దులతో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలో రైతులు ఏరువాక పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో రైతులు తమ ఎడ్లను రంగురంగుల తాళ్లు, రిబ్బన్లతో అలంకరించి ముస్తాబు చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా ఆలయం వరకు ర్యాలీగా వెళ్లారు.

ఏరువాక వేడుకల్లో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): స్వరాష్ట్ర కల సాకారం అనంతరం సీఎం కేసీఆర్ సారథ్యంలో వ్యవసాయానికి పెద్దపీట వేశారని, అందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా నిరంతర విద్యుతే నిదర్శనమని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. ఎమ్మెల్యే తన స్వగ్రామైన పోతులబోగుడాలో ఏరువాక వేడుకల్లో పాల్గొని పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు చేశారు.

పుల్‌కల్(అందోల్): ఏరువాక పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పశువులను రంగురంగులతో అలంకరించారు. పశువులకు పిండి వంటలు చేసి నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఎన్కేపల్లి, పెద్దాపూర్, కంబాలపల్లి తదితర గ్రామాల్లో రైతులు ఆదివారం ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు.

ఈదురు గాలులకు అతలాకుతలం


న్యాల్‌కల్‌లో కురుస్తున్న వర్షం


పటాన్‌చెరు టౌన్: బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం సమీపంలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

పటాన్‌చెరు టౌన్: డివిజన్‌లో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి పలు కాలనీలు, రోడ్లు వర్షం నీటితో జలమయమయ్యాయి. డివిజన్ పరిధిలోని శివమందిర్, అంబేడ్కర్ గౌతమ్ నగర్, నేతాజీనగర్ కాలనీలలో వర్షపు నీరు నిలవడంతో వెంటనే జీహెచ్ఎంసీ మాన్సూన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాన్ని పిలిపించి నీటిని తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు కార్పొరేటర్ తెలిపారు.

న్యాల్‌కల్ మండలంలో వర్షం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండగా ఉండి సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా కొద్ది సేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది

రాకపోకలకు తప్పనిఇబ్బందులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తె ల్లాపూర్ మ న్సిపాలిటీ ప రిధిలోని విద్యుత్‌నగర్‌కాలనీ నుంచి తెల్లాపూర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న రేల్వే అండర్ బ్రిడ్జి వద్ద చిన్నపాటి వర్షానికి వర్షపునీరు నిలవడంతో వాహనదారులకు ఇబ్బందు లు తప్పడం లేదు. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి రైల్వే అండర్ బ్రిడ్జిలో నీరు చే రడ ంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రానున్న వర్షకాలంలో ఇలాంటి సమస్యలు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మనూరు (నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్ద మండలాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారివర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో రేకులు గాల్లోకి ఎగిరిపోయాయి. పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. ఈదురు గాలులకు విద్యుత్ సరఫరాకు సైతం అంతరాయం కలిగింది.

చర్చి నిర్మాణానికి విరాళం


సంతోష్‌ను సన్మానిస్తున్న క్రైస్తవ మత పెద్దలు

నారాయణఖేడ్: మండల పరిధిలోని అంత్వార్‌లో చర్చి నిర్మాణానికి ఖేడ్‌కు చెందిన గాజుల్‌పాడ్ సంతోష్ రూ.2లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం గ్రామానికి వెళ్లి క్రైస్తవ పెద్దలకు నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సీఐటీయూ నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ విరాళం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని వీరన్నగూడెం గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్‌గౌడ్, కుమార్, శంకర్ పాల్గొన్నారు.

◆ వివాహానికి ఆర్థికసాయం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన శంకయ్య, బాషమ్మల కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ నిత్యావసర సరుకుల పంపిణీ



నారాయణఖేడ్: నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు ఆదివారం విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేయిర్ ట్రస్టు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నిజాంపేట్ మండల కేంద్రంలో ఇటీవల సిలిండర్ పేలి ఇండ్లు దగ్ధమై ఆస్తిని కొల్పోయిన పుట్టి లక్ష్మి, పుట్టి పోచమ్మలకు సరుకులతో పాటు రూ.5వేల నగదును అందజేశారు. బాచేపల్లిలో కమల రోడ్డు పక్కన పూరిపాక వేసుకుని చేతివృత్తి పనులు చేస్తూ పూట గడవని స్థితిలో ఉన్న విషయం తెలుసుకుని సరుకులను అందజేశారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ ముత్యాల కిష్టయ్య మాస్టార్‌ను శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట నాయకులు అంజాగౌడ్, మున్వర్ ఖురేషి ఉన్నారు.

◆ ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

జహీరాబాద్ టౌన్: ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పద్మశాలి సంఘంలో నిర్వహించిన కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో పాటు భారత మాత చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఆర్ఎస్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు రాంచందర్ రాజనర్సింహ్మ, సాయిరెడ్డి విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ ఎస్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో..

పటాన్‌చెరు: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మండలంలోని ఇస్నాపూర్ జైబాలాజీ ఫంక్షన్ హాల్లో పోలీసులు నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొని రక్త దానం చేశారు.

◆ ట్రాన్స్‌ఫారాన్ని ధ్వంసం చేసిన దుండగులు

మనోహరాబాద్(తూప్రాన్): వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫారాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫారాన్ని ధ్వంసం చేసి, అందులో గల కాపర్‌ను, ఆయిల్ చోరీ చేశారు. ఈ విషయంపై వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, రైతులు పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు.

◆ ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి



న్యాల్‌కల్(జహీరాబాద్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జహీరాబాద్‌లోని కల్యాణ మంటపంలో పోలీస్‌శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో హద్నూర్ ఎస్ఐ వినయ్ కుమార్, మల్గి సర్పంచ్ మారుతి యాదవ్, రేజింతల్ సర్పంచ్ కుత్బోద్దీన్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మానిక్‌రావు, డీఎస్పీ రఘు, సీఐ వెంకటేశం పాల్గొన్నారు.

తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శం


నారాయణఖేడ్: రక్తదానం చేసిన దాతకు పండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసు సురక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖేడ్ ఏరియా ఆస్పత్రిలో పోలీసుశాఖ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 100 మంది వరకు పోలీసులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలకు శాలువాలతో సన్మానించి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న కృషిని కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐలు రామకృష్ణారెడ్డి, రాజశేఖర్, ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, నారాయణ, లక్ష్మణ్, దశరత్, రాములు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

క్రీడారంగానికి ప్రాధాన్యం

యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం క్రీడారంగానికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. తహసీల్దార్ గ్రౌండ్‌లో మున్సిపాలిటీ తరుపున నిర్మించిన క్రికెట్ పిచ్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ గ్రామంలోనూ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ షెట్కార్, మాజిద్, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, గౌస్‌చిస్తి, జగదీశ్, సంజీవ్ పాల్గొన్నారు. ఇటీవల ఖేడ్ పటేల్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు సంలాసేట్ మనవడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. అదేవిధంగా 15వ వార్డులో మృతి చెందిన ఖలీల్, సంలాసేట్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. నిజాంపేట్ మండలం బల్కంచెల్క తండాకు చెందిన రైతు రూప్లానాయక్ ఇటీవల మృతి చెందగా నామిని అయిన అతని భార్య బుజ్జిబాయికి రూ.5లక్షల రైతుబీమా చెక్కును అందజేశారు. సిర్గాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు రాజు, సంజీవ్, యేసు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సిర్గాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవరావు, యాదవరావు, నారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు ఎవరూ నమ్మొద్దని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మీర్ఖాన్‌పేటలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, సర్పంచ్ నీరుడి భాగ్యలక్ష్మి, నాయకులు యకోబ్, సాయిలు, నాందేవ్ పాల్గొన్నారు.

‘హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం’

పుల్‌కల్(అందోల్): హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముదిమాణిక్యం సర్పంచ్ అరుణయాదగిరి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధే కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతూ ఆస్తులు పెంచుకోవడాకే ఎక్కువ కష్టపడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో సమయంలో రైతులకు రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, మహిళలకు డ్వాక్రా రుణాలపై వడ్డీరాయితీ, డబుల్ బెడ్ రూంలు, దళితులకు మూడెకరాలు తదితర హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. తెలంగాణ వచ్చినా.. లక్ష్యం నెరవేరకుండానే రాష్ట్ర అవతరణ వేడుకలను జరుపుకోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి వార్డుసభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా లక్ష్మీసాగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి దామోదర రాజనర్సింహ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ మాజీ డైరెక్టర్ రాంచంద్రారెడ్డి, నాయకులు లకోష్మరెడ్డి, కమాల్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

సుందరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

హత్నూర(సంగారెడ్డి): ఏరువాక పౌర్ణమి సందర్భంగా సుందరమ్మ తల్లి జాతరలో భాగంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సర్పంచ్ వీరస్వామిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ నర్సింలు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు శివశంకరరావు, పీఎస్‌పీ చైర్మన్ దుర్గారెడ్డి, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

హత్నూర గ్రామానికి చెందిన నీడు మల్లేశం ఇటీవల అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం చేయించుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.18 వేల చెక్కును ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బాధిత కుటుంబానికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఉపాధ్యాయులతో విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో విద్యార్థులంతా ఒకచోట కలిసి గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994 – 95 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు నర్సాపూర్ పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలల్లో చదివి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి వారి కష్టసుఖాలను పంచుకోవడం ఎంతో సంతోషం అన్నారు. కుటుంబ సభ్యులతో వచ్చి ఉపాధ్యాయులకు పరిచయం చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జైశీల, సులోచన, ధన్‌సింగ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): కుల వృత్తులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ నిర్ణయం అని అందులో మేరు(దర్జీ) కులస్తులకు రూ. లక్ష రుణం ఇచ్చేందుకు సీఎం అంగీకరించడంపై ఆదివారం మండల పరిధిలోని రంగంపేటలో మండల మేరు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల, గ్రామ మేరు సంఘం నాయకులు రాజు, రాధాకృష్ణ, పాండు, భిక్షపతి, ఆనంద్, నరేశ్, గంగారాం, రఘుపతి పాల్గొన్నారు.